నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శుక్రవారం 6 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 6, 2023 | JANAGAON | 3



ఖిలావరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో సభా వేదికను పరిశీలిస్తున్న మంత్రి దయాకర్‌రావు, ఎమ్మెల్యే నరేందర్



హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ తదితరులు

# ఓరుగల్లులో నేడు ప్రగతి పండుగ

## మంత్రి కేటీఆర్‌తో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

## గ్రేటర్‌లో ఇప్పటికే సకల వసతులు . మరో రూ.వెయ్యికోట్లతో అభివృద్ధి పనులు

- దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ ప్రారంభం
- హనుమకొండలో ఐటీటవర్, రూ.100 కోట్లతో నూతన బస్టాండ్‌కు భూమిపూజ
- వరంగల్ పశ్చిమంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ.. 'తూర్పు'లో 'సంక్షేమ సభ'
- ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యక్రమాలు
- రామన్న పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, ఎమ్మెల్యే నరేందర్
- గులాబీమయమైన నగరం

- మధ్య పేజీలో

ఓరుగల్లులో నేడు అభివృద్ధి ప్రదాత.. ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు సర్వం సిద్ధమైంది. అమాత్యుడు రామన్న చేతులమీదుగా రూ.వెయ్యికోట్లతో పూర్తయిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, కొత్త పనుల శంకుస్థాపనలను శుక్రవారం పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. హనుమకొండలో ఐటీ టవర్, రూ.100 కోట్లతో కొత్త బస్‌స్టేషన్‌కు భూమిపూజ చేయడంతో పాటు మడికొండలో క్వాడ్రెంట్ ఐటీ కంపెనీ, స్మార్ట్ సిటీ పనులు, డిజిటల్ లైబ్రరీ, తూర్పు నియోజవకర్గంలోని దూపకుంటలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ, తూర్పు నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సభలో పాల్గొంటారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బ డి ముబ్బ డిగా ప్రగతి కార్యక్రమాలు ఉండగా ఆయాచోట్ల ఏర్పాట్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, సీపీ ఏవీ రంగనాథ్, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా గురువారం పరిశీలించారు.

- వరంగల్, అక్టోబరు 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి) / వరంగల్, (నమస్తే తెలంగాణ)



నగరంలో మంత్రి కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన కటౌట్లు, ఫ్లెక్సీలు





వరంగల్‌లోని దూపకుంటలో ప్రారంభానికి ముస్తాబైన డబుల్ బెడ్‌రూం ఇండ్లు

# కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మొద్దు



రంగరాయగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

- ఉనికి కోసం బీజేపీ ఆరాటం
- సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతం
- వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- బీఆర్‌ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

7

# నేడు సీఎం బ్రేక్ ఫాస్ట్‌కు శ్రీకారం..

## సర్కారు బడి పిల్లలకు టిఫిన్



- జిల్లాలో మూడు జడ్పీ హైస్కూళ్లలో ప్రయోగాత్మకంగా పథకం ప్రారంభం
- పాలకుర్తి నియోజకవర్గంలో వావిలాల హైస్కూల్
- జనగామ నియోజకవర్గంలో వడ్లకొండ ఉన్నత పాఠశాల
- స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో నిడిగొండ
- హాజరుకానున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

7